విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 29, డిసెంబర్ 2023

నష్టాల ఊబిలో నాపరాళ్ళ పరిశ్రమ..తప్పని గని కార్మికుని జీవన పోరాటం

రంగురాళ్లతో తగ్గిన డిమాండ్

నిత్యం ప్రమాదాలతో గని కార్మికుడి బ్రతుకు చిత్రం

విశాలాంధ్ర-అవుకు: మండలంలోని నాపరాళ్ళ పరిశ్రమ నష్టాల ఊబిలో నడుస్తోంది. మార్కెట్లోకి రంగురాళ్లు రావడంతో నాపరాయికి డిమాండ్ తగ్గిందని చెప్పవచ్చు. మండలంలోని సుంకేసుల, కాశిపురం,చనుగొండ్ల, సంగ పట్నం ,రామాపురం, చెర్లోపల్లి ,అవుకు తదితర గ్రామాల ప్రజలు వ్యవసాయంతో పాటు నాపరాళ్ళ పరిశ్రమల ఆధారంగా జీవనం సాగిస్తున్నారు. నల్ల రాతి గనులు అధికంగా అవుకు మండలంలో విస్తరించి ఉండటం, ఇక్కడినుండి ఉత్పత్తి అయ్యే నాపరాయికి దేశంలోని వివిధ ముఖ్య నగరాలతో పాటు ఇతర దేశాలకు సైతం ఎగుమతి అవకాశాలు పుష్కలంగా ఉండడంతో నాపరాతి పరిశ్రమ నేటికీ జీవం పోసుకొని ఉంది. ఎన్నో రంగు రాళ్లు మార్కెట్లోకి ప్రవేశించి నాపరాళ్ళ ఉనికిని శాసిస్తూ ఉండడంతో నాప రాళ్ళు పరిశ్రమ కొనేళ్ళ క్రితమే అవసాన దశలో చేరింది. ఈ దశ నుండి పరిశ్రమను గట్టికించేందుకు గని యజమానులు, పరిశ్రమల యజమానిలు, డిపోల యాజమాన్యాలు, వ్యాపారులు, గని కార్మికులు, త్రీవరంగా శ్రమించి నాపరాళ్ల పరిశ్రమకు మళ్ళీ జీవం పోసారని చెప్పవచ్చు. వీరిలో గని కార్మికుడు పాత్ర ఎంతో సహనంతో కూడుకున్నది. నాపరాళ్ళ గనులలో ముడి సరుకులను పెకిల్లించేందుకు కోత మిషన్ లు వాడడం, రాళ్ల కోత సమయంలో నిప్పులు వెదజల్లుతూ యంత్రాలు నడుస్తున్న వాటిని నీటితో నింపుతూ సక్రమంగా కొత కోయడం , అలాగే బయటకు తీసిన ముడి సరుకులను భుజాలపై మేసుకొని, ట్రాక్టర్ పై పేర్చడం, లోతైన గనులలో నుండి ట్రాక్టర్ ను బయటకు తీసుకువచ్చేందుకు ట్రాక్టర్ ఇంజన్ పై పై కి లేస్తున్న ఇంజన్ పై కూర్చుని కార్మికులు ట్రాక్టర్లు గనులలో నుండి బయటికి తెస్తారు. అంతటితో గని కార్మికుని పని పూర్తికాదు. అటుపై ముడీ సరుకును కొంతమేర డిపోలకు చేర్చడం, మరికొంత పరిశ్రమలకు చేర్చడం జరుగుతుంది. గనులలో నుండి పరిశ్రమలకు ముడి సరుకులను చేర్చడం. ఒక సాహసమైతే పరిశ్రమలో ముడి సరుకు కు అందమైన పాలిష్ వచ్చేలా చేయడం. మరో సాహసం. ఈ సాహసంలో పురుషులతో పాటు సమానంగా స్త్రీలు కూడా పాలిష్ చేస్తూ కుటుంబ యజమానికి తన వంతు కష్టం కూడిన సహకారాన్ని అందిస్తారు. ముడిసరుకు పాలిష్ వేసే సమయంలో పదునైన బ్లేడ్లను పాలిష్ మిషన్లకు ఉపయోగిస్తారు. కార్మికుడు ఒళ్లంతా కళ్ళు చేసుకొని పాలిష్ వేయాలి. లేకుంటే రెప్పపాటులో ప్రమాదం జరుగుతుంది. ఇటువంటి ప్రమాదాలు బారిన పడిన గని కార్మికుల మండలంలో వందల సంఖ్యలో ఉంటారు. పరిశ్రమలో కాళ్లు చేతులు పోగొట్టుకొని అంగవైకల్యంతో జీవించే వారుగా గనులలోనే ప్రమాదాలో ప్రాణాలు సైతం పోగొట్టుకున్నారు. అధికం మొదటి దశ గనులలో పనులు అయితే, రెండవ దశ పరిశ్రమల్లోనీ పనులు. ఈ రెండు పనులు చక్కగా పూర్తి అయితే మూడవ దశ పాలిష్ రాయిని ఇతర ప్రాంతాలకు చేరవేయడం. ఇక్కడ కూడా ప్రమాదంతో కూడుకున్న పనులే మనకు కనిపిస్తాయి. పాలిష్ రాయిని ట్రాక్టర్, లేదా లారీలకు లోడ్ చేయాలి. లోడింగ్ చేసే సమయంలో రాళ్లు విరిగిపడి ప్రమాదంలో జరిగే అవకాశాలు ఎక్కువ.. ఇటువంటి ప్రమాదాలు జరిగిన సందర్భాలు నిత్య క్రృతంగా చెప్పవచ్చు. ట్రాక్టర్ల పై రవాణా చేయాలంటే ప్రమాదం వచ్చి ఉన్నట్లు అవుకు కొలిమిగుండ్ల మండలాల్లోని నాపరాయికి అత్యధిక మార్కెట్లు అనంతపురం జిల్లా తాడపత్రి నుండి లభిస్తుంది. తాడిపత్రికి ట్రాక్టర్లలో నాపరాయిని తరలించాలంటే డ్రైవర్ కు ఒక సాహసమే ఎంతో సహసాల నడుమ కార్మికుడు యొక్క బ్రతుకు చిద్రం అవుతున్న మౌనం గానే భరిస్తూ గని కార్మికుడు జీవన పోరాటం సాగిస్తున్నాడంలో అతిశయోక్తి లేదు.

ఎకగ్రీవం..ఎస్టీయూ నూతన కార్యవర్గ కమిటీ

విశాలాంధ్ర-ప్యాపిలి : మండల కేంద్రమైన ప్యాపిలిలో గురువారం స్థానిక ఎస్టీయూ కార్యాలయంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు ఆజాం బేగ్, ఉపాధ్యక్షులు వెంకట నాయక్ సమక్షంలో మండల నూతన కార్యవర్గ కమిటిని ఏకగ్రీవంగా ఎనుకున్నారు.ఎస్టీయూ కమిటీ మండల అధ్యక్షులుగా హాజీ మస్తాన్‌వలి, ప్రధాన కార్యదర్శిగా చంద్రమౌళి, ఆర్థిక కార్యదర్శిగా నాగ మల్లేష్‌లను ఎన్నుకున్నారు.ఎస్టీయూ మండల శాఖకు నూతన కార్య వర్గ సభ్యుల ఎన్నికల పర్యవేక్షకులుగా ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి ఇక్బాల్‌బాషా, రాష్ట్రమాజీ మైనారిటీ కన్వీనర్ మౌలాలి ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. గౌరవాధ్యక్షులుగా కిరణ్‌కుమార్, గౌరవ సలహాదారులుగా రామాంజనేయులు, జిల్లా కౌన్సిలర్లులు గా వెంకట్ నాయక్, చిన్నపరెడ్డి, నాగరాజు,పవిత్రన్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్టీయూ అభివృద్ధి, ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ, వృత్తికి న్యాయం చేస్తూ విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కొత్తగా ఎన్నికైన కార్యవర్గ సభ్యుల చేత సీనియర్ నాయకులు మౌలాలి ప్రమాణ స్వీకారం మరియు ఎస్.టి.యు సంఘ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

భూ రక్షణ పథక సర్వేలో అక్రమాలు అరికట్టండి

విశాలాంధ్ర-డోన్ : సర్వేర్లు,అధికార పార్టీనేతలు కుమ్మక్కు నిజమైన భూ యజమానులకు చేస్తున్న సర్వేర్లు రెవెన్యూ అధికారులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు చేశారు. గురువారం సీపీఐ కార్యాలయంలో సీపీఐ మండల కార్యదర్శి ఎస్.పులి శేఖ ర్, పట్టణ కార్యదర్శి బి.నారాయణలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న శాశ్వత భూహక్కు- భూ రక్షిత పథకం 2020 లో అనేక అక్రమాలు జరుగుతున్నాయన్నారు. భూమి యజమానులను భూమి రిసర్వ్ అయిన తర్వాత ,భూమికి చెందిన జి నోటిస్ వచ్చిన తర్వాత, సర్వే రికార్డులు పరిశీలించిన తర్వాత వివాదాలను పరిష్కారం చేసి ఆన్లైన్ చేయాలని నిబంధనల ప్రకారం ఉందన్నారు. అలాకాకుండా సర్వేలు ఇష్టారాజ్యంగా గ్రామాలలో అధికార పార్టీ నాయకులు చెప్పిన విధంగా సర్వేలు చేస్తూ అధికార పార్టీకి సరిపోనీ వారివి సర్వే కి తూట్లు పొడుస్తున్నారన్నారు. ఇలాంటి వారిపై కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపి వారిని సస్పెండ్ చేసి, వాళ్ళ పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. రీ సర్వే పేరుతో సర్వేర్లు ఒక్కొక్క ఎగరాకి 50 వేల నుంచి లక్ష రూపాయలు ప్రభుత్వ భూమిని పట్టా భూములుగా మారుస్తామని కలెక్టర్ కి ఇవ్వాలని పేరుతో వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అసైన్మెంట్ కమిటీ ఎమ్మెల్యే చైర్మన్ ఉంటాడని, కాబట్టి ఎమ్మెల్యే అనుచరులకు ప్రభుత్వ భూములను ఆన్లైన్లో ఎక్కిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ భూమిలో నిరుపేదలు 40, 50 సంవత్సరాల అనుభవంలో ఉన్న వారికి ఎలాంటి పట్టా గాని ప్రభుత్వం మంజూరు చేయలేదన్నారు. అలాంటి స్థానంలో ఎమ్మెల్యే అనుచరులు, అధికార పార్టీ నేతలు భూములను బల వంతంగా ఆక్రమించుకుంటున్నారని మండిపడ్డారు. ఇలాంటి సమస్యలు ఎవరైనా తహశీల్దార్ దృష్టికి తీసుకొని వస్తే వారు అధికార పార్టీ ఎమ్మెల్యేలకు చెప్పడం ఫిర్యాదు చేసిన లబ్ధిదారులను పోలీసులతో భయపెట్టడం సర్వసాధారణమైందన్నారు. పాణ్యం నియోజకవర్గంలో గడివేముల మండలం కొర్రపోలురు గ్రామంలో జడ్పిటిసి మెంబర్ ఆర్.బి.చంద్రశేఖర్ తన కుటుంబ సభ్యుల పేర్లు మీద 40 ఎకరాలు భూమి ఆక్రమించుకున్న అతనిపైన ఎలాంటి చర్య తీసుకోలేదన్నారు. డోన్ మండలం లో ఉన్న సర్వేర్ ఇక్కడ ఇష్టారాజ్యంగా వివరిస్తూ భూ యజమానులు ఇబ్బందులు గురిచేస్తున్న జిల్లా కలెక్టర్ స్పందనలో ఫిర్యాదు చేసిన సరైనది కాదని వారు విమర్శించారు. రాబోయే రోజుల్లో జిల్లావ్యాప్తంగా భూ శాశ్వితకు పైన తిరుగుతున్న అక్రమాలపై పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు.

దరిశి చెంచయ్య సేవలు గుర్తించాలి

విశాలాంధ్ర-బనగానపల్లె: భారతదేశం నుంచి ఆంగ్లేయులను తరిమికొట్టేందు కు దరిశి చెంచయ్య చేసిన పోరాటాలు, సేవలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించా లని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి కోరారు. బిసి గుర్రెడ్డి కాలనీ లో గురువారం బిసి రాజారెడ్డి ఆధ్వర్యంలో గదర్ వీరుడు దరిశి చెంచయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా దరిశి చెంచయ్య చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈసందర్భంగా బిసి రాజారెడ్డి మాట్లాడు తూ దరిశి చెంచయ్య ఆంధ్ర వారు అవ్వడం అందరికీ గర్వకారణం అన్నారు. ప్రకాశం జిల్లా కనిగిరిలో సామాన్య ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన వెంకట సుబ్బయ్య, లక్ష్మమ్మ దంపతులకు 1890 డిసెంబర్ 28 దరిశి చెంచయ్య జన్మించారని తెలిపారు. మన దేశం నుంచి ఆంగ్లేయులను తరిమి కొట్టేందుకు 1913 లో చెంచయ్యతో పాటు మొత్తం 10 మంది కలిసి విప్లవ పార్టీ గద్దర్ ను స్థాపించారని గుర్తు చేశారు. ఆర్యవైశ్య కుటుంబంలో పుట్టినా ఆంగ్లేయు లకు ఎదురొడ్డిన ధీశాలి దరిశి చెంచయ్య అని కొనియాడారు.కార్యక్రమంలో పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సోదరులు, సుబ్బరాయుడు, బచ్చు భాస్కర్, కాసుల జంగం శెట్టి, ప్రసాద్, రాఘవేంద్ర బుక్ స్టోర్ భాస్కర్ పాల్గొన్నారు.

రాంకో ఆధ్వర్యంలో తాగునీటి సౌకర్యం

విశాలాంధ్ర -కొలిమిగుండ్ల : మండల పరిధిలోని కోటపాడులో రాంకో యజ మాన్యం గ్రామస్తులకు తాగునీటి సౌక ర్యం కల్పించింది.బోరు విద్యుత్తు మోటా ర్ మరమ్మతులకు గురికావడంతో తాగు నీటితో ప్రజలుఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. గ్రామపెద్దలు, నాయకులు తాగు నీటి సమస్యను రాంకో యూనిట్ రెడ్డి నాగరాజు దృష్టికి తీసుకెళ్లగా వారు స్పందించి సీఎస్ఆర్ ద్వారా రూ.2లక్షలతో నూతన విద్యుత్ మోటర్‌తో పాటు తాగునీటి పైపులు ఏర్పాటు చేశారు. మరమత్తు గురైన విద్యుత్ మోటర్‌ను బోరు నుండి తొలగించి 15 హార్స్ పవర్ కొత్త విద్యుత్ మోటర్ ను ఏర్పాటు చేశారు. దీంతో తాగునీటి సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్తులు ఆనం దం వ్యక్తం చేశారు. రాంకో యాజమాన్యానికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. రాంకో అడ్మిన్‌హెడ్ రామరాజు, జనరల్ మేనేజర్ రవికుమార్,సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలు బడిలో ఉండాలి

విశాలాంధ్ర -చాగలమర్రి : ప్రభుత్వం 100 శాతం విద్యార్థులు పాఠశాలలో ఉండాలనే ఉద్దేశంతో జిల్లాలో స్పెషల్ డ్రైవ్ చేపట్టింది. బడి మధ్యలో మాను కున్న విద్యార్థుల ఇంటి వద్దకు ఉపాధ్యాయులు అధికారులు వెళ్ళి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి పిల్లలను పాఠశాలలకు హజరయ్యేటట్లు చర్యలు చేపడుతు న్నారు. తల్లిదండ్రులను అవగాహన పరిచేందుకు మండలకేంద్రమైన చాగల మర్రిలోని చైతన్య భారతీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో గురువారం కరస్పాం డెంట్ మల్లికార్జున, ఎంఈఓ న్యామతుల్లాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించా రు. శెట్టీవీడు రస్తాలోని చైతన్యభారతీ పాఠశాలనుండి ముత్యాలపాడు బస్టాం డు, పెద్దమకానం, మొయిన్‌బజార్, పాతబస్టాండ్ నుండి తిరిగి పాఠశాల వరకు నిర్వహించారు. ఈర్యాలీలో విద్యార్థులు బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలి, పిల్లలు బడికి.. పెద్దలు మాత్రమే పనికి, విద్య నేర్చుకో వివేకం పెంచుకో, బాల్యానికి సంకెళ్ళు వద్దు-చదువే భవితకు ముద్దు, చదువుకున్న తల్లి ఆఇంటికి కల్పవల్లి అనే నినాదాలు చేశారు.

ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురు వారం కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినో త్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. నంద్యాల పార్లమెంట్ కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షులు లక్ష్మినరసింహ పిలుపు మేరకు గురువారం ఆవి ర్భావ దినోత్సవ వేడుకలు మండల అధ్యక్షులు, సమన్వయకర్త బరగొడ్ల హుస్సేన్ బాషా, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి శంసుల్ హక్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేసి జరుపుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గా లకు అన్ని విధాలుగా అండదండలుగా ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. మొన్న కర్ణాటక, నిన్న తెలంగాణ రేపు ఆంధ్రప్రదేశ్‌లోనూ కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామన్నారు.పార్టీ సీనియర్ నాయకులు గంధం మల్లేశ్వర్‌రెడ్డి, లక్ష్మి నరసింహ, శ్రీనివాసులు, సోషల్ మీడియా జిల్లా కో-ఆర్డినేటర్ వై.సంజీవ కుమార్, మహబుబ్ బాషా, శేఖర్, అహమ్మద్ హుస్సేన్, హుస్సేన్ బాషా, దస్తగిరి, హరుణ్, మధు తదితరులు పాల్గొన్నారు.

నంది బాలల ఉత్సవాలు పిల్లలకు చక్కటి వేదిక

విశాలాంధ్ర - నంద్యాల: నంది బాలలఉత్సవాలు విద్యార్థులకు చక్కటి వేదిక అని, ఇలాంటి కార్యక్ర మాలకు నంద్యాల జిల్లా కేంద్రం వేదిక కావడం ఎంతో సంతోషంగా ఉందని ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ భాషలు పేర్కొన్నారు. గురువారం నుండి నంది బాలోత్సవాలు అట్టహసంగా ఆరంభమయ్యాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్ర మాల ద్వారా పిల్లలలో సామాజిక స్పృహ పెరుగుతుందన్నారు.జిల్లా నలుమూ లల నుండి విద్యార్థులు బాలోత్సవాల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. వైద్యులు బాబాన్,డా. క్రాంతి చైతన్య,డా.శ్రీకాంత్, గురురాజ విద్యాసంస్థల డైరెక్టర్ షేక్షావలిరెడ్డి, రెడ్‌క్రాస్ జిల్లాఅధ్యక్షులు దస్తగిరి పర్ల, నందిబాలోత్సవం ఆహ్వాన సంఘం గౌరవ సలహాదారు బి. శంకరయ్య,అమరావతి బాలోత్సవం విజయవాడ కార్యదర్శి రామరాజు, కర్నూలు బాలోత్సవం జిల్లా కార్యదర్శి జె ఎస్ శేషయ్యలు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ పోరాటం ఫలించింది -మున్సిపల్ కౌన్సిలర్ సుంకయ్య

విశాలాంధ్ర-డోన్ : మున్సిపల్ విధుల్లో మరణించిన వర్కర్ కు కుటుంబానికి ఎక్స్గ్రేషియా రెండు లక్షలు మున్సిపల్ సాధారణ నిధులు నుండి చెల్లించాలని మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా ప్రకటించడం సిపిఐ మున్సిపల్ కౌన్సిలర్ సుంకయ్య కౌన్సిల్లో హర్షం ప్రకటించారు.గురువారం డోన్ మున్సిపాలిటీ లో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుంకయ్య మాట్లాడుతూ ఎక్స్గ్రేషన్తోపాటు వారి కుటుంబంలో ఒకరికి మున్సిపల్ ఉద్యోగం కూడా తొందర్లో ఫైల్ నడిపించి విధుల్లోకి తీసుకోవాలని సుంకయ్య కౌన్సిల్లో మాట్లాడి విజ్ఞప్తి చేశారు. డోన్ మున్సిపల్ అధికారులు రోజువారి పన్నులు వారము సంత పన్నులు వసూలైన డబ్బులు సక్రమంగా మున్సిపల్ ఖాతాకు జమ కావడం లేదని దుర్వినియోగం జరుగుతుందని డబ్బులు పక్కదారి పడుతున్నాయని దీనిపైన విచారం జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు .అలాగే డోన్ పట్టణంలో అనేక కాలనీలో ఇప్పటికే మంజూరైన నిధులు వేగంగా పనులు జరగక సిసి రోడ్లు ,కాలువలు పూర్తికాలేదని వెంటనే పట్టణంలో సిసి రోడ్లు ,కాలువలు, వీధిలైట్లు ఎక్కడ అవసరమో ఆ ప్రాంతంలో వెంటనే పనులు చేపట్టి ప్రజలకు సౌకర్యం ఏర్పాటు చేయాలని సుంకయ్య కోరారు.దీనికి స్పందించిన మున్సిపల్ చైర్మన్ కమిషనర్ వెంటనే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

ప్రభుత్వం..జీవోతో కూడిన స్పష్టమైన హామీ ఇవ్వాలి

పోస్ట్ కార్డులతో అంగన్వాడీల నిరసన

కొలిమిగుండ్ల :దీక్ష చేపట్టిన అంగన్వాడీలు

డోన్: పోస్ట్ ఆఫీస్ దగ్గర నిరసన చేపట్టిన అంగన్వాడీలు

నందికొట్కూరులో..

చాగలమర్రిలో..

వెలుగోడు :కార్డులు ప్రదర్శిస్తూ అంగన్వాడీల ర్యాలీ

విశాలాంధ్ర -చాగలమర్రి : అంగన్వాడీలకు కనీ సవేతనం, గ్రాట్యుటీ అమలు, రిటైర్మెంట్ ప్రయో జనాలు తదితర డిమాండ్లను నెరవేరు స్తూ రాష్ట్ర ప్రభుత్వంజీవోరూపంలో స్పష్టమైన హామీ ఇవ్వా లని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్, అసోసి యేషన్ రాష్ట్ర కౌన్సిల్ మెం బర్ చంద్రకళ డిమాండ్ చేశారు. గురువారం పోస్ట్ కార్డులు చేత బట్టి నినాదాలు చేస్తూ పురవీధులలో ర్యాలీ నిర్వ హించారు. ఈ ర్యాలీలో ఏఐటీయూసీ మండల కార్యవర్గ సభ్యులువహీదా,హసీనా, సుజాత ఇం దుమతి, రహమత్, హసనమ్మ, గుర్ర మ్మ, పద్మా వతి, భార్గవి,జ్యోతి,మేరీ, సీఐటీయూ, సీపీఎం నాయకులు గుత్తి నరసింహులు, సంజమ్మ, రజి ని, రామసుబ్బమ్మలు పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల : తమన్యాయమైన సమస్యల పరి ష్కారం కోరుతూ అంగన్వాడీలు నిరవధిక సమ్మె లో భాగంగా ప్రభుత్వానికి పోస్టు కార్డులు పంపి స్తూ నిరసన చేపట్టారు. మండల కేంద్రం లోని తహశీల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీ లు పోస్ట్ కార్డులు ప్రభుత్వానికి పంపించే ముం దు పోస్ట్ కార్డులతో నిరసనకు దిగారు.

వెలుగోడు : రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురు వారం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాల ని సీఎం జగన్మోహన్ రెడ్డి పోస్ట్ ద్వారా ఉత్తరం పంపిస్తూ నిరసన కార్యక్రమం చేశారు. తహసీ ల్దార్ కార్యాలయం నుంచి ర్యాలీగా తపాల కా ర్యాలయం వెళ్లి తపాలకార్డులు పంపించారు.

డోన్: ఏఐటీయూసీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమం ద్వారా పోస్ట్ కార్డులు ముఖ్యమంత్రికి పంపించినట్లు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.లక్ష్మీనారాయణ, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా కో కన్వీనర్ జులేఖ తెలిపారు.గురువారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం నుండి పోస్ట్ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి పోస్ట్ కార్డ్ ఉద్యమం ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి జి అబ్బాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఎన్ కె.రామమోహన్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ డోన్ కార్యదర్శి ఎస్తేరమ్మ,సెక్టార్ లీడర్స్ సుగుణ, స్వర్ణ, మంగమ్మ, సరస్వతి, జయలక్ష్మి, నీరజ, నాగేంద్రమ్మ, శ్రీదేవి అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు

నందికొట్కూరు: అంగన్వాడి కార్మికులకు న్యాయమైన వేతనాలు అందే వరకు సమ్మె కొనసాగుతుందని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని కోరుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గ్రాట్యూటీ చెల్లించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం నందికొట్కూరు పోస్టోఫీసు నందు అంగన్వాడి యూనియన్ నాయకులు శాంత కుమారీ, వెంకటమ్మ లు సీఎంకు పోస్ట్ చేశారు.

అరగంటకే ముగిసిన కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ప్రారంభమయిన అరగంట కే కౌన్సిలర్లు సమావేశానికి వచ్చిన వారిలో సగం మంది ఇంటి దారి పట్టారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ షేక్ మా బున్నిసా అధ్యక్షతన కమిషనర్ రవిచంద్రారెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిల్ సమావేశం జరిగింది. అ జెండాలోని అంశాలు సభ్యులు ఏకగ్రీవంగా ఆ మోదించారు. టీడీపీ ఫ్లోర్ లీడర్ మాబువలి అ క్రమ కట్టడాలపై, మున్సిపల్ ఆస్తులను కాపాడా ల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులకు, చైర్మన్ కు ఉందని తెలిపారు. ఆటోల స్థానంలో 2ట్రాక్టర్‌లు కోనేందు కు ఏపీ ఆగ్రోస్‌కు అమౌంట్ కట్టినా నేటికీ ట్రాక్టర్‌లు రాకపోవడంపై వైస్ చైర్మన్ పామ్ షావలి అసంతృప్తి వ్యక్తం చేశారు. చిన్న చిన్న పనులకు కౌన్సిల్ అజెండాలో కాకుం డా కమిషనర్ స్వంత నిర్ణయం తీసుకోనే అధికా రం ఉందా లేదా అని కౌన్సిలర్ కృష్ణ మోహన్ నిలదీయగా కమిషనర్ రవిచంద్రారెడ్డి మాట్లాడు తూ అధికారం ఉందని బదులిచ్చారు. మునిసి పల్ ఇంజనీర్ రమణమూర్తి మాట్లాడుతూ పది రోజుల్లో కల్వర్టు పనులు పూర్తి చేస్తామని కౌన్సి లర్ కృష్ణ మోహన్‌కు తెలిపారు. కొన్ని వార్డు ల్లో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. అభివృద్ధి పను లకు సంబంధించి కమిటీని త్వరలోనే నియమి స్తామని కమిషనర్ తెలిపారు. సమావేశంలో కౌన్సిలర్లు, కో-ఆప్షన్‌సభ్యులు, అసిస్టెంట్ కమి షనర్ వెంకటదాస్,డీఈలు మదుకుమార్, శ్రీని వాస్‌రెడ్డి, ఆర్వో వెంకటకృష్ణ, టౌన్‌ప్లానింగ్ అధి కారి రిజ్వాన, శివప్రసాద్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మద్దిలేటయ్య హుండీ ఆదాయం రూ.40.81 లక్షలు

విశాలాంధ్ర -బేతంచెర్ల: బేతంచెర్ల మండల పరిధి లోని ఆర్.ఎస్. రంగాపురం గ్రామ శివారులో వెల సిన ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన శ్రీ మద్దిలేటి స్వామి, అమ్మవార్లకు భక్తులు సమర్పించిన 44 రోజుల ముడుపులు,కానుకలు,నగదును ఆలయ అధికారులు దేవాదాయ శాఖ తనిఖీ అధికారి కె.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం లెక్కించారు.ఈ లెక్కింపు లో స్వామి వారికి రూ. 33,95,594 లు, అమ్మవారికి 6,85,416 లు వెరసి మొత్తం రూ.40,81,010 లు నగదు,26 గ్రాముల బంగారు,2 కేజీల 400 గ్రాముల వెండి ఆదాయం వచ్చిన ఆలయ కార్యనిర్వహణాధికారరి డి. పాండు రంగా రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ బి. సీతారామ చంద్రుడులు తెలిపారు.ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ధర్మకర్త మండలి సభ్యులు లక్ష్మీ నాయుడు,ఆర్.రామ చంద్రుడు , ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు సుబ్బరాయుని సన్నిధిలో...

విశాలాంధ్ర -పాణ్యం: ప్రముఖ శైవ క్షేత్రం మండల పరిధిలోని ఎస్. కొత్తూరులో వెలసిన శ్రీ సుబ్బ రాయుడు సన్నిధిలో తెనాలికి చెం దిన జ్యుడీషియల్ జడ్జి పవన్ కుమార్ గురువారం సందర్శిం చారు. ఆలయ ప్రధాన అర్చకులు నారాయణస్వామి,సురేష్ స్వామి,కిట్టయ్య స్వామి వారికి ఆలయ మర్యాదలతో ప్రత్యేక పూజలు,అభిషేకములు,అర్చనలు నిర్వహించారు.అనంతరం ఆలయ ఆశీర్వాద మండపం నందు వారిని శాలువాతో సన్మానించి అర్చకులు తీర్థ ప్రసాదములు అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు రోహిత్ స్వామి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి వైసీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర -అవుకు: రాష్ట్రంలో గ్రామా ల ను అభివృద్ధి చెందాలి అంటే అది వైసీపీతోనే సాధ్యమవుతుందని ఎమ్మె ల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. గురు వారం మండలంలోని శివవరంలో ప లు అభివృద్ధి పనులను ప్రారంభించా రు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి వైసీపీ నాయకులు వ్యాపార్ల చిన్న సుబ్బారెడ్డి, గడ్డం శివారెడ్డిల ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఎలాంటి అభి వృద్ధి చేపట్టకుండా ఎన్నికల సమీపిస్తున్న వేళ తెలుగుదేశం నాయకులు కల్ల బొల్లి మాటలు చెబుతున్నారని అలాంటి మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి,విరూపాక్ష రెడ్డి, కాట్ రెడ్డి రామేశ్వర్ రెడ్డి, సుబ్బారెడ్డి, రామిరెడ్డి, వ్యాపారల రవిప్రకాష్ రెడ్డి రామకృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి,పంచాయతీరాజ్ ఏఈ వెంకటరమణ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కరీ ముల్లా, సచివాలయ ఉద్యోగులు, వాలంటరీలు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

నట్టేటా ముంచే నమ్మక ద్రోహి జగన్‌రెడ్డి

విశాలాంధ్ర - బనగానపల్లె: నమ్ముకున్న వారిని నట్టెముంచే నమ్మకద్రోహి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి విమర్శించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ వాడుకు ని వదిలేయడం జనగ్ రెడ్డి నైజం- తన సొంత ప్రయోజ నం కోసం ఎవరినైనా బలిపెట్టడం అతని లక్షణం- చెప్పే దొకటి, చేసేదొకటి- విశ్వసనీయత లేని వ్యక్తి జగన్ రెడ్డి అని 57 నెలల పాలనలో ప్రజలకు స్పష్టమైంది అని తీవ్ర విమర్శలు గుప్పించారు.తల్లికి చెల్లికి ద్రోహం చేశాడని, తండ్రికి ఆత్మగా పేరు పడ్డ కేవీపీ రామచంద్రరావు, నీడగా ఉన్న సూర్యుడు నేడు జగన్ వెంట లేరని, ఎత్తుకొని పెంచిన చిన్నాన్నను కిరాతకంగా హత్య చేసిన నెరస్తులను కాపాడుతున్నాడని,ఓట్లేసి గెలిపించిన పులివెందుల ప్రజలకు నమ్మకద్రోహం చేశారని, కడప స్టీల్ ప్లాంట్ లేదు అన్నమయ్య డ్యాం బాధితుల్ని నట్టేట ముంచాడని,కృష్ణా, తుంగభద్ర జలాలపై హక్కుల్ని ధారాదత్తం చేసిరాయలసీమప్రాజెక్టులకు ద్రోహం చేశాడన్నారు. నమ్మిన ఎమ్మెల్యేలకు ద్రోహం చేశాడు నమ్మి ఓట్లేసిన దళితులు, మైనార్టీలకు ద్రోహం చేసి సిటిజన్ బిల్లుకు పార్లమెంట్‌లో ఓటు వేశాడు,వాలంటీర్లను మోసం చేశాడన్నారు. సీపీఎస్ రద్దు హామీపై ఉద్యోగుల్ని మోసం చేశాడన్నారు. సమావేశంలో నియోజకవర్గం టీడీపీ పరిశీలకులు కనుమూరి బాచి చౌదరి పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర -ఉయ్యాలవాడ: రాష్ట్రంలో పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఆర్.జంబులదిన్నెలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నుండి నాలుగున్నర సంవత్సరాల కాలంలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను బుక్లెట్లు అందజేస్తూ వివరించారు. మళ్లీ సంక్షేమ ప్రభుత్వం రావడానికి ప్రతి ఒక్కరు వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీకి ఆశీస్సులు అందించాలన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడుకు ఏనాడు పేదలు గుర్తుకు రాలేదని మళ్లీ ఎన్నికల ముందు బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ పేరుతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని, తెలుగుదేశం పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు కసాని పుణ్యలక్ష్మి దేవి, గ్రామ సర్పంచ్ ప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు సత్తిగారి బాలిరెడ్డి, వైయస్ఆర్సీపీ మండల అధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్ రెడ్డి, మండల బూత్ కన్వీనర్ వల్లె గురు ప్రసాద్ రెడ్డి, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఎంఈఓ ప్రతాప్ రెడ్డి, ఈఓపిఆర్డి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

అంగన్‌వాడీల జీవితాలతో ఆడుకుంటున్న సీఎం-బీటీ నాయుడు

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అంగన్‌వాడీల జీవితాలతో ఆడుకుంటున్నారని ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బీటీ నాయుడు విమర్శించారు. గురువారం ధర్నా చౌక్ వద్ద 17 రోజుల నుండి అంగన్‌వాడీలు చేస్తున్న ఆందోళనకు ఆయన సంఘీభావం తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్ర సందర్భంగా జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను నమ్మి ఆయనకు 2019 ఎన్నికలలో అంగన్‌వాడీలు మద్దతు ఇవ్వడం జరిగిందన్నారు. సీఎం అయిన తరువాత ఇచ్చిన హామీలు మరచి వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. అంగన్‌వాడీ కార్యకర్తలను ట్రాక్టర్‌తో తొక్కించి హత్య చేసిన సంఘటనలు కూడా ఈ ప్రభుత్వం హాయంలో చోటుచేసుకున్నాయన్నారు. వారు ప్రభుత్వ పథకాలకు కూడా దూరమయ్యారని విమర్శించారు. చంద్రబాబు హయాంలో జీతాలు పెంచారని ఇంత వరకు ఈ ప్రభుత్వం అంగన్‌వాడీల జీతాల పెంచలేదన్నారు. 2024 ఎన్నికల్లో టీడీపీ విజయం సాధిస్తే అంగన్‌వాడీలకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు జేమ్స్, హనుమంతరాయచౌదరి, ముంతాజ్‌బేగం, చంద్రకాంత్, షేక్షావలి, క్రిష్ణయ్య, పువ్వాడ రమేష్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

సహకారం అందక నీరుగారుతున్న చేతివృత్తి

భారంగా మారిన వృత్తి
కనుమరుగవుతున్న చేతి వృత్తులు

వృత్తిపై దశాబ్దాలుగా ఆధారపడి జీవనం సాగిస్తున్న కార్మికుల కుటుంబలు నేడు గడవక వీధిన పడుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడని కార్మికులు వాపోతున్నారు.కొన్ని దశాబ్దాలుగా మండల పరిధిలోని పలు గ్రామాలు చేనేత కార్మికులుగా స్వయంకృషిపై పనులు చేస్తూ జీవనం సాగిస్తుండేవారు.కాలానుగుణంగా చేతి వృత్తి పనులకు ఆదరణ కరువై.. కనీస పెట్టుబడులు కూడా చేతికిరాక వంద లాది కుటుంబాలు వృత్తిని వదిలి ఇతర పనులపై ఆధారపడి జీవనం సాగించే పరిస్థితిలో దాపురించాయని కార్మికులు వాపోతున్నారు.

విశాలాంధ్ర - కల్లూరు: మండలంలో చేతి గతంలో సల్కా పురం, పర్ల, గోకులపాడు, నెరవాడ, మార్కాపురం, నాగలాపురం తదితర గ్రామాలకు చెందిన అనేక మంది కార్మికులు సల్కాపురం, పర్ల గ్రామాలలో ఉన్న షెడ్లకు వెళ్లి చేతివృత్తుల పై జాడీలు వేయగా వచ్చిన ఆదాయాలతో కుటుంబాలను పోషించుకుంటున్న పరిస్థితులుండేవి. నేడు అధునాతన యంత్రాలు మార్కెట్లోకి రావడంతో చేతిరుతులకు పూర్తిగా డిమాండ్ తగ్గిపోయి కార్మికులు పెట్టిన పెట్టుబడి కూడా తిరిగిరాని పరిస్థితులు నెలకొన్నాయని వందలాది కుటుంబాలు వారి చేతివృత్తులను వదులుకొని ఇతర వృత్తులపై జీవనం సాగిస్తున్నారని వాపోతున్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు గొప్పలు చెప్పడం తప్ప కార్మికులను ఆదుకోవడంలో ఘోరంగా విఫలం చెందుతున్నాయని అనేక గ్రామాలు నేడు ఆదరణ లేక అర్ధాంతరంగా చేతి వృత్తులను వదులుకోవాల్సి వస్తుందని కార్మికులు కన్నీరు మున్నీరవుతున్నారు. కంటి చూపు చర్య లాగా రాష్ట్ర ప్రభుత్వం కొంతమందికి మాత్రం పెన్షన్స్ అందించి.. అర్హత ఉన్న పెన్షనుకు అనర్హులని చేతులెత్తేయడంతో చేసేదేమీ లేక ఇతర పనులు చేసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని చేనేత కార్మికులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నట్లు మండిపడుతున్నారు. జాడీలు వేసేందుకు గొర్రెల ఉన్నిని కర్ణాటక రాష్ట్రం షేర్ కేర్ నుండి కొనుగోలు చేసుకుని వచ్చి సల్కాపురంలో జాడీలు తయారు చేస్తున్నారు. 10 కేజీలకు రెండు చిన్న జాడీలు తయారవుతున్నాయని, పెద్ద జాడికి వాటిని విక్రయిస్తే రూ.1500 కన్నా ఎక్కువ విలువ రావడం లేదంటున్నారు. ఆంధ్ర రాష్ట్రంలో జాడీల కొనుగోలు పూర్తిగా అంతరించి పోయిందని వేసిన జాడీలు ఇతర రాష్ట్రా లకు వెళ్లి విక్రయించుకునే పరిస్థితులు దాపరిచాయని పేర్కొంటున్నారు. పెట్టిన పెట్టుబడి కూడా తిరిగిరాని పరిస్థితులు చేనేత కార్మికుల ఎదుర్కొని జీవన పోరాటం సాగిస్తున్నామని ప్రభుత్వం బ్యాంకుల ద్వారా ఉన్ని కొనుగోలుకు, శుద్ధి చేసే మిషన్ కొనుగోలుకు, యంత్రాలు సిద్ధం చేసుకునేందుకు సబ్సిడీలు అందించి ఆదుకోవాలని లేకపోతే చేతి వృత్తి పూర్తి భారంగా మారిపోతుందని వాపోతున్నారు. వర్షాకాలంలో పనులు పూర్తిగా నిలిచిపోతున్నాయని కేవలం వేసవికాలం చలికాలంలో మాత్రం పనులు చేస్తున్నట్లు తెలుపుతున్నారు.చేనేత కార్మికులు వేసిన జాడీలకు మార్కెట్లో ప్రత్యేక గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని చేనేత కార్మికులు వేడుకుంటున్నారు. ఒక్కొక్క షెడ్డులో 25 మంది ఒక్కసారి చేనేత కార్మికులు పనులు చేసుకునేందుకు సొంత స్థలాన్ని ఏర్పాటు చేసి మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు అన్ని వసతులు కల్పించాలని నేడు రాష్ట్రంలో ఉన్న మంత్రులు వాటికి విరుద్ధంగా ఏ వసతులు కల్పించకుండా కార్మికుల జీవితాలతో చలగాటమాడుతున్నారని అదునాతన యంత్రాలకు పర్మిషన్లు ఇచ్చి విస్తారంగా మార్కెట్లకు రావడంతో కార్మికులు వాటి ముందు నిలువలేని పరిస్థితులు నెలకొన్నాయని ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పాలకులు స్పందించి కనుమరుగవుతున్న చేతి వృత్తులను ఆర్థిక సహాయం అందించి ఆదుకొని ప్రోత్సహించాలని కార్మికులు మద్దిలేటి, పెద్దకాజా, సుంకన్న, బడే, పింజరి బడే సాహెబ్‌లు వేడుకొనుచున్నారు.

అలుపు ఎరుగని ఆయుధ అక్షరమే విశాలాంధ్ర

విశాలాంధ్ర-చిప్పగిరి : సమాజంలో ప్రజా సమస్యలపై అలుపెరుగని అక్షర ఆయుధమే **విశాలాంధ్ర దినపత్రిక** అని కర్నూలు జిల్లా ఉమ్మడి పంచాయితీ రాజ్ వింగ్ అండ్ జోనల్ అధ్యక్షులు, చిప్పగిరి జడ్పీటీసీ సభ్యులు విరుపాక్షి అన్నారు. గురువారం మండల కేంద్రమైన చిప్పగిరి లోనే ఆయన స్వగృహంలో విశాలాంధ్ర దినపత్రిక 2024 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటి పరిష్కారానికి ఎనలేని కృషి చేసిన పత్రిక విశాలాంధ్ర దినపత్రిక అన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణలో పిట్ సభ్యులు విరుపాక్షి సోదరుడు వెంకటేశ్వర్లు, ఏరురూ జాకీర్, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

హెరాళగుంద : విశాలాంధ్ర పత్రిక ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తుందని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరంగ అన్నారు. పంచాయతీ కార్యాలయంలో గురువారం వైసీపీ సీనియర్ నాయకుడు కోగిలతోట శేషప్ప, మండల సింగల్‌విండో అధ్యక్షుడుఎం.మల్లికార్జున,మండల టీడీపీ కన్వీనర్ డా.తిప్పయ్య, మాజీ మండల టీడీపీ కన్వీనర్ వీరన్న గౌడ్, ఎంపీటీసీ శివన్న, సీపీఐ మండల సహయ కార్యదర్శి రంగన్న, రైతు సంఘం కార్యదర్శి కృష్ణయ్య చేతులు మీదుగా 2024 క్యాలెండర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి సతీష్ కుమార్, తాలూకా మాదాసి మాదారి కురువ సంఘం కార్యదర్శి పెద్దాహ్యాట మల్లయ్య,రాష్ట్ర టీడీపీ మైనార్టీసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి ఆదం, నాయకులు బసవరాజ్ ,మంగయ్య ,సలీం, వైసీపీ నాయకులు అనుమప్ప,పంపాపతి ,లక్ష్మన్న ,జయన్న ,మల్లయ్య,ఎంపీటీసీ శివన్న ,ఆలూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షుడు సీమంగయ్య ,మండల బేల్దారి కార్మిక సంఘం గౌరవాధ్యక్షుడు చిన్నహాట నరసప్ప పాల్గొన్నారు.

ఉచిత పథకాలు వద్దు - ఉపాధి అవకాశాలు ముద్దు

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : ఆటో రంగాన్ని నిర్వీర్యం చేసే ఉచిత బ స్సు ప్రయాణ పథకాన్ని అమలు చేసే నిర్ణయాన్ని వెంటనే విరమించు కోవాలని ఆటోవర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్, నగర కార్య దర్శి కృష్ణారెడ్డి,ఏఐటీయూసీ నగరఅధ్యక్షులు వెంకటేష్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆటో కార్మికు లు కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.కార్యక్రమాని కి ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు రాము అధ్యక్షత వహించారు. ఈధర్నాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు ఎన్నికల హామీలో భాగంగా ఉచిత పథకంఅమలు చేసే యోచనలో ఉన్నట్టు తెలు స్తుందన్నారు.రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణం అనే పథకం అమలు చేయరాదన్నారు. ఆటో కార్మికుల ఉపాధి దెబ్బతీసే విధంగా ఉన్న ఇలాం టి పథకాలు వద్దంటూ ఏదైనా ఉపాధి కల్పించే పరిశ్రమలు ఏర్పాటు చే సే దిశగా రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తం గా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. దేవనకొండ మండల వ్యాప్తంగా ఆటో కార్మికుల ఉపాధి దెబ్బతీసే విధంగా ఉచిత పథకాలు ప్రవేశపెట్టరాదంటూ జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. అనంతరం డీఆర్వోకు మెమోరాండం సమర్పించారు. కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గణేష్, నాగరాజు, ఈశ్వర్ రెడ్డి, జయరాంరెడ్డి, ఆటో స్టాండ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆదోని: సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న ఆటో కార్మికులు

వజ్రోత్సవ వేడుకలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : జనవరి 12,13న కర్నూలు నగరంలో జరగనున్న ఎస్టీయూ 75 వజ్రోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర కౌన్సిలర్ మహదేవప్ప, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ వీరచంద్ర యాదవ్,జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ నాయుడు,జిల్లాఅధనపు ప్రధాన కార్యదర్శి సుంకన్న, జిల్లా కార్యదర్శి గోపాలు పిలుపు నిచ్చారు. గురువారం ఎస్టీయు భవన్‌లో వజ్రోత్సవ గోడ పత్రిక విడుదల చేశారు.విద్యారంగ సేవలు ఆత్మాభిమనమే నినాదంగా నిజాం నిరంకుశపాలను ఎదురించి జూన్ 9 ,1947 న ఎస్టీయూ ఉద్భవించి చిన్నారుల బంగారు భవిష్యత్తు కి పాటుపడుతూ ఉపాధ్యాయుల ప్రయోజనాలు,ప్రభుత్వ విద్యను పరిరక్షిస్తూ సమస్యల సాధనలో తొలి పీఆర్సీ సాధన నుండి అకుంఠిత దీక్షతో అప్రెంటిస్ వెట్టచాకిరి నుండి విముక్తి పొందగలిగామన్నారు. హైదరాబాద్ స్టేట్ టీచర్స్ యూనియన్ నుండి ఎస్టీయూ ఏపీగా అడుగడుగున ప్రత్యేకతను చాటుకుంటూ, బాధ్యతలకు నిలబడుతూ, హక్కులకు కలబడుతూ రాజీలేని మార్గన పురోగమిస్తూ గత వైభవాన్ని కమ్యూనిస్టు స్మరిస్తూ మహా నాయకుల త్యాగనిరతిని పిలుచుకొని వర్తమానాన్ని పరీక్షిస్తూ భవిష్యత్తును మరింత ఉజ్వలంగా నిర్మించే లక్ష్యంతో మనమంతా సంఘ సేవకు పునరాంకితమవుతున్న గొప్ప చరిత్రాత్మక సందర్భమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రామాంజనేయులు,పట్టణ, మండల నాయకులు సుధాకర్ బాబు, రామకృష్ణ, భీమరాజు, జంబులయ్య, అంజి, రామాంజనేయులు, రాంమోహన్ రెడ్డి,నాగేంద్రగౌడ్, శ్రీరాములు, మనోహర్, వెంకట రామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కాటసాని ఇంటిని ముట్టడించిన అంగన్వాడీలు

విశాలాంధ్ర-కల్లూరు : అంగన్వాడీలు తమ న్యాయమైన సమస్యల పరిష్కరించాలని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాం భూపాల్‌రెడ్డిని అంగన్‌వాడీలు ముట్టడించారు. గురువారం అంగన్వాడీలు చేపట్టిన సమ్మె 17వ రోజుకు చేరు కుం ది. కల్లూరు చెన్నమ్మ సర్కిల్ నుండి వందలాది మంది అంగన్వాడీ కార్యకర్తలు ర్యాలీగావెళ్లి ఎమ్మెల్యే కాటసానిఇంటిని ముట్టడి చేశారు. కనీస వేతనం రూ.26 వేలు, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రూ.5 లక్షలు గ్రాట్యుటీ, జగన్మోహన్‌రెడ్డి తెలంగాణ కన్నా రూ.1,000 ఎక్కువ ఇస్తామని చెప్పిన మాటకు కట్టుబడాలని, యాప్‌లు రద్దు చేయాలంటూ ఈ సందర్భంగా అంగన్వాడీలో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎమ్మెల్యే కాటసాని బయటకు వచ్చి ప్రభుత్వం అంగన్వాడీలపట్ల సానుకూలంగా ఉందని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని కొన్ని డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించిందని వారికి తెలిపారు. దీనితో సంతృప్తి చెందిన అంగన్వాడినలు మాకు కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. అనంతరం శ్రీకృష్ణదేవరాయలు ధర్నా చౌక్ శిబిరానికి వెళ్లారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి ఎ.చంద్రశేఖర్, సీఐటీయూ నగరఉపాధ్యక్షులు యస్. మహమ్మద్‌రఫీలు అధ్యక్షత వహించారు. సమ్మెకు ప్రజా, కార్మిక సంఘాలు తమ మద్దతును తెలిపాయి. సీఐటీయూ నగర కార్యదర్శి సిహెచ్ సాయి బాబా, ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి కె.ప్రభాకర్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు బి.రామన్న, అంగన్వాడీ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షురాలు పి.నిర్మల, తెలుగుదేశం జిల్లా నాయకులు బిటి నాయుడులు ధర్నా శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు వారాలుగా తమ న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని అంగన్వాడీలు సమ్మె చేస్తున్న ఈ ప్రభుత్వానికి ఎటువంటి చలనం లేదన్నారు.శిబిరం దగ్గర అంగన్వాడీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా కబడ్డీ ఆడి తమ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు, అంగన్వాడీ బి.రేణుకమ్మ, సంధ్యారాణి, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సమితి సభ్యులుగా ఎన్నిక

విశాలాంధ్ర-పత్తికొండ: అఖిలభారత విద్యార్థిసమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర సమితి సభ్యులుగా పత్తికొండకు చెందిన అల్తాఫ్ ఎన్నిక కావడం పట్ల ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు నజీర్, మోహన్, మండల అధ్యక్ష్య, కార్యదర్శులు శివ, సమీర్, పట్టణ అధ్యక్ష్య, కార్యదర్శులు వినోద్, రమేష్‌లు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడలో జరిగిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సమావేశాలలో పత్తికొండకు చెందిన అల్తాఫ్‌ను రాష్ట్ర కార్యవర్గంలోకి తీసుకోవడం సంతోషించదగ్గ విషయమన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై, విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై అల్తాఫ్ అనేక ఉద్యమాలు చేపట్టారని తెలిపారు. ఏఐఎస్ఎఫ్ అభివృద్ధి కొరకు మరిన్ని ఉద్యమాలు చేపట్టాలని వారు ఆకాంక్షించారు.

అక్రమ మద్యంపై ఉక్కు పాదం

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : అక్రమ కర్ణాటక మద్యం సరఫరాపై సబ్ పోలీసులు రోజురోజుకు పాదం మోపుతున్నారు. జిల్లా అడిషనల్ ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ ఆదేశాల మేరకు రాబడిన సమాచారంతో పట్టణంలోని భావజీపేటకు చెందిన బోయ నరసింహులు అను వ్యక్తి ఇంటి వద్ద కర్ణాటక రాష్ట్రానికి చెందిన 10 మద్యం బాక్సులను గుర్తించి స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్టు చేసినట్లు సెబ్ సీఐ హరికృష్ణ గురువారం విలేకరులకు తెలిపారు. అక్రమ కర్ణాటక మద్యం, అనుమతులు లేని నాటు సారాను అక్రమంగా రవాణా, క్రయవిక్రయాలు జరిపినట్లు తెలిస్తే తమ దృష్టికి తీసుకువచ్చినట్లయితే వారి పేర్లను గోపియంగా ఉంచుతూ నిందితులపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. దాడుల్లో ఎస్ఐ శివప్రసాద్,సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ పార్టీ పతాకావిష్కరణ

విశాలాంధ్ర-ఆదోని రూరల్ : కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఆపార్టీ నాయకులు పార్టీ కార్యాలయం ఎదుట నియోజకవర్గ ఇన్చార్జి నీలకంతప్ప చేతుల మీదుగా పతాకవిష్కరణ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి నియోజకవర్గ ఇన్చార్జి నీలకంతప్ప,పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షుడు దిలీప్ దోకలు మాట్లాడుతూ ఎందరో మహానుభావులు త్యాగాల ఫలితమే కాంగ్రెస్ పార్టీ స్థాపించడం జరిగింద న్నారు.కాంగ్రెస్ పార్టీ ఎ మతమునకు, ఎ వర్గానికి అనుకూలం కాదని,అన్ని మతాలను,కులాలను సమానంగా చూసి సంక్షేమ పథకాలు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. రాబోయే జనవరి 14 నుండి మార్చి 20 వరకు 6200 కిలోమీటర్లు మణిపూర్ నుండి మహారాష్ట్ర వరకు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రాహుల్ గాంధీ న్యాయ యాత్ర ద్వారా అన్ని వర్గాలను కలిసి సమస్యలు తెలుసుకొని న్యాయ యాత్ర కొనసాగిస్తారాన్నరు. రాబోయే 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలను కోరారు.పార్టీ జనరల్ సెక్రెటరీ సాయినాథ్, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు దేవి శెట్టి వీరేష్, ఐఎన్టియుసి నాయకులు జయరాం, రామన్న యాదవ్,మద్దిలేటి మాణిక్యరాజు, మోహన్ రెడ్డి మైనారిటీ నాయకులు శీలం సోమనాథ్, సుంకన్న, రాజగోపాల్‌లు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు

నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే సీజ్ చేస్తాం- ట్రైనీ డీఎస్పీ పి.భావన

విశాలాంధ్ర- కల్లూరు : శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ట్రైనీ డిఎస్పి పి. భావన హెచ్చరించారు. ఈ మేరకు గురువారం మండల పరిధిలోని ఉలిందకొండ పోలీస్ స్టేషన్లో ఆయా గ్రామాల నుంచి వచ్చిన ప్రజలతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎవరైనా చట్ట విరుద్ధ మైన పనులకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని, హంద్రీ నదిలోని ఇసుకను ఎవరైనా అక్రమంగా తరలిస్తున్నట్లు పట్టుపడితే వాహనాలు సీజ్ చేసి రిమాండ్‌కు పంపుతామని హెచ్చరించారు. బహిరంగ ప్రాంతాల్లో మద్యం విక్రయించిన, సేవించిన క్రిమినల్ కేసు నమోదు చేస్తామని ఇప్పటికే చాలామందికి హెచ్చరికలు జారీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఎర్రమట్టి వ్యాపారం చేస్తున్నట్లు సమాచారం ఉందని వాహనాలు పట్టుబడితే వదిలేది లేదని పథకం ప్రకారం దాడులు నిర్వహిస్తామని తెలిపారు. గ్రామాల్లో ఏదైనా పండుగలు వచ్చినప్పుడు శాంతియుతంగా జరుపుకోవాలని సమస్యలు ఉత్పన్నమైనప్పుడు పోలీసుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కార దిశగా ముందుకెళ్లాలని లేనిపక్షంలో చట్టం తన పని తాను చేసుకోబోతుందని సూచించారు. జాతీయ రహదారి 44 పై నిత్యం ప్రధాన కూడళ్ల దగ్గర వాహనాల తనిఖీ చేపట్టడం జరుగుతుందని వాహనాల పరిమితి మించి ప్రయాణాలు చేస్తే కేసులు నమోదు చేసి స్టేషనుకు పంపుతామన్నారు. రాత్రి వేళల్లో ప్రత్యేక సిబ్బందితో వాహనాల తనిఖీ చేపట్టడం జరుగుతుందని ప్రతి గ్రామానికి వెళ్లి ప్రజలతో మమేకమై గ్రామాల్లో దీర్ఘకాలికంగా పరిష్కారం కాకుండా ఉన్న సమస్యలపై ఆరాధిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఆదివారం స్టేషన్ పరిధిలో ఉన్న 22 గ్రామాలలో ఉన్న రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిని సత్ప్రవర్తనతో మెలగాలని అవగాహనలు ఇస్తున్నామన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రతి గ్రామంపై ప్రత్యేక నిఘా ఉంచి నేరగాళ్ల కదలికలు ఎప్పటికప్పుడు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. రేమదూరు గ్రామంలో ఈనెల చివర్లో రెండు రోజులపాటు జరిగే బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమానికి ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో ఇరు పార్టీలకు చెందిన వ్యక్తుల మధ్య బొడ్రాయి విషయంలో సమస్య ఉత్పన్నమైనప్పుడు మూడుసార్లు కౌన్సిలింగ్ ఇచ్చామని శాంతియుతంగా వేడుకలు జరుపుకోవాలని ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించినట్లు పేర్కొన్నారు. ఉలిందకొండ గ్రామంలో మూడు రోజులపాటు తిరుణాల జరుపుకుంటున్నట్లు పర్మిషన్ ఇవ్వాలని గ్రామ ప్రజలు విన్నవించగా అక్కడ పరిసర ప్రాంతాలను నేరుగా వెళ్లి పరిశీలించడం జరిగిందన్నారు. గ్రామాల్లో గొలుసు దుకాణాలు నిర్వహిస్తూ పట్టుబడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ప్రతిరోజు అన్ని గ్రామాల్లో సంచరిస్తానన్నారు. గ్రామాలకు వెళ్లి ప్రజలతో సమావేశ నిర్వహించినప్పుడు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకొని రావచ్చు అని వారికి ధైర్యం చెప్పడం జరిగిందని మూడు నెలల పాటు స్టేషన్ కంట్రోల్ పూర్తి బాధ్యత ఉంటుందని (ఎస్‌హెచ్‌ఓ) ప్రజలకు తెలియజేయడంతో నిత్యం ప్రజలు వారి సమస్యలు చెప్పుకునేందుకు స్టేషన్కు స్వేచ్ఛగా వస్తున్నారని తెలిపారు.డయల్ 100 కు సమస్యలను చెప్పి పురస్కరించుకుంటున్నారన్నారు. గ్రామాల్లో చట్ట విరుద్ధ పనులకు పాల్పడితే ఉపేక్షించేది లేదని సత్ప్రవర్తనతో మెలిగితోటి వారికి ఆదర్శంగా నిలవాలని మండల ప్రజలకు సూచించారు. లేని పక్షంలో చట్టం తన పని తాను చేస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాపాలన చేతగాని సీఎం జగన్

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : సంపూర్ణమైన ప్రజాపాలనందించడంలో దేశంలోనే నెంబర్ వన్ చేతగాని ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి నిలిచిపోయారని టిడిపి నియోజకవర్గ మాజీ ఇంచార్జి గుడిసె కృష్ణమ్మ విమర్శించారు. గురువారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పేద,బడుగు, బలహీన వర్గాలకు ఉపయోగపడే విధంగా టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ మినీ మేనిఫెస్టోను ప్రవేశపెడితే, వైసీపీ ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ వైసీపీ ప్రభుత్వ పథకాలను టిడిపి కాపీ కొట్టడం జరిగిందని ప్రలోభాలు పలకడం ఎంతవరకు సమంజసమని ఆమె ఖండించారు. వైసీపీ ఎన్నికల ముందు నవరత్నాలు బైబిల్, ఖురాన్, భగవద్గీత లాంటి గ్రంథాలు లాంటివని ప్రజలను మభ్యపెట్టి గద్దెకెక్కిన తర్వాత ఏ ఒక్క హామీని కూడా పకడ్బందీ అమలు చేసిన దాఖలాలు పోలేదన్నారు. నవరత్నాలలో ఏది కొత్త పథకమో ఎమ్మెల్సీ నిరూపించాలని, అన్ని కూడా పాత పథకాలే,పేర్లు మార్చారు తప్ప మరొకటి లేదన్నారు. దేశానికే ఆదర్శంగా నిలిచే పోలవరం ప్రాజెక్టును చంద్రబాబు నాయుడు 72 శాతం పూర్తి చేసినప్పటికీ ఇప్పటిదాకా వైసీపీ ప్రభుత్వం పూర్తిచేసి ప్రారంభించిన దాఖలాలో చూడలేదన్నారు. వైసీపీ పాలకులు బస్సు యాత్రలు చేపడితే ప్రజలు లేక తుస్సు యాత్రలుగా మారిపోయిందని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలకు పదవులు ఇచ్చారు గాని ఉత్సవ విగ్రహాలుగా ఉండిపోయారన్నారు. 156 కార్పొరేషన్ ఏర్పాటు చేశారు కానీ,డాక్టర్ మధుసూదన్ మీరు వాల్మీకి కార్పొరేషన్ గా ఉన్నప్పుడు ఎంతమందికి లోన్లు మంజూరు చేశారో నిరూపించాలని నిలదీశారు. వైసీపీ ప్రభుత్వంలో బీసీలకు ఇదే నియోజకవర్గంలో ఎమ్మెల్సీ,ఎంపీపీ, మున్సిపల్ చైర్ పర్సన్ పదవులు ఇచ్చారు గాని, ఎక్కడ మీకు ప్రాధాన్యత ఉందో గమనించాలన్నారు. బీసీలకు పెద్ద పీట వేసేది తెలుగుదేశం పార్టీ ఒకటేనని గమనించాలన్నారు. జనసేన ,టీడీపీ కలయికతో త్వరలో పూర్తి మేనిఫెస్టోను విడుదల చేయడం జరుగుతుందన్నారు. మూడుసార్లుగా ఎమ్మెల్యేగా ప్రజల అవకాశం ఇచ్చారు, ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా ఆదోని అభివృద్ధికి ఆటంకం కల్పించారని ఆగ్రహ వ్యక్తం చేశారు. మాకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏంటో నిరూపిస్తామని ప్రజలను ఆమె ముక్తకంఠంతో కోరారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీరాములు,టిడిపి మండల నాయకుడు మురళి తదితరులు ఉన్నారు.

భారతదేశం సర్వ మతాల సమ్మేళనం

విశాలాంధ్ర -కర్నూలు సిటీ : ప్రపంచంలోనే భిన్న మతాలు, భిన్న సంస్కృతులకు ఏకైక నిలయం భారతదేశమని గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డా. శంకర్‌శర్మ పేర్కొన్నారు. నగరంలోని బుధవారం పేటచర్చిలో క్రిస్మస్, నూతన సంవత్సరం పురస్కరించుకొని పేద మహిళలకు డా.శంకరశర్మ చీరలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో పావని, ఉషారాణి, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.డా.శంకరశర్మ మాట్లాడుతూ దేశంలో హిందువులు, క్రైస్తవులు, ముస్లింలు, బౌద్ధులు, జైనులు ఇలా అన్ని మతాల వారు కలగలిపి జీవనం సాగించడం అందరికీ ఆదర్శప్రాయమని చెప్పారు. ఎవరు ఏమతంలో ఉన్నప్పటికీ ఇతరుల మతాన్ని గౌరవించడం నేర్చుకోవాలని చెప్పారు. ప్రతిఒక్కరూ తమ సంపాదనలో కొంత భాగాన్ని సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగించాలని, అప్పుడే మన జీవితానికి సార్థకత ఏర్పడుతుందని డా.శంకర్‌శర్మ అన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర- కర్నూలు లీగల్ : కర్నూలు నగరంలోని 2వ పటాలంలోని కట్టమంచి రామలింగారెడ్డి స్మారక నగరపాలక ఉన్నత పాఠశాలలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో గురువారం బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం డీసీపీవో శారద పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహ చట్టం -2006, 18 ఏళ్ల లోపు వివాహాలు చేయటం ద్వారా శారీరక, మానసిక సమస్యలు వస్తాయన్నారు. బాలబాలికలకు ఎలాంటి ఇబ్బంది కలిగిన వారి హక్కులకు ఎక్కడ ముప్పు వాటిల్లితే 18 ఏళ్ల మధ్య వయసున్న వారు చైల్డ్‌హెల్ప్‌లైన్ 1098 లేదా డయల్ 100 కు తక్షణం ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు.కార్యక్రమంలో జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ -1098 కో-ఆర్డినేటర్ సుంకన్న, తదితరులు పాల్గొన్నారు.

శ్రీగిడ్డాంజనేయస్వామి హుండీ లెక్కింపు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని తారాపురంలో వెలసిన శ్రీశ్రీశ్రీ గిడ్డ ఆంజనేయ స్వామి హుండీ లెక్కింపు కార్యక్రమం గురువారం ఈవో రాం ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. 2023 మార్చి 31 నుండి డిసెంబర్ 28 వరకు సంబంధించిన స్వామి వారి హుండీని లెక్కించడం జరిగిందన్నారు. మొత్తం హుండీ ఆదాయం రూ.6,17,835లు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఇందులో శ్రీ గిడ్డాఆంజనేయస్వామి ఆలయ హుండీకి సంబంధించి రూ.5,47,830లు, తిక్కతాత స్వామి ఆలయానికి సంబంధించి రూ.70,005లు ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ సుబ్బారాయుడు, సిబ్బంది ఆచారి, అర్చకులు నాగరాజు స్వామి, గిరి స్వామి, హనుమేష్ స్వామి, బసవరాజు స్వామి, పరమేష్ స్వామి, ఆదోనికి చెందిన శ్రీ భ్రమరాంభిక సేవా సమితి సేవకులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 29, డిసెంబర్ 2023

వైసీపీకి ఓటేస్తే రాష్ట్ర పరిస్థితి అదోగతే

ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు

మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

విశాలాంధ్ర–ఆళ్లగడ్డ : వచ్చే ఎన్నికల్లో ప్రజలు మరోసారి వైసీపీకి ఓటేస్తే 20 –30 సంవత్సరాలు రాష్ట్రం వెనక్కి వెళ్లి నట్లేనని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. గురువారం ఆమె తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా పాలన చూస్తుంటే ఆనాటి బ్రిటిష్ హిట్లర్ పాలనను తలపిస్తున్నట్లుగా ఉందన్నారు. రాష్ట్రంలో జరిగే రాజకీయ పరిస్థితులు చూస్తుంటే యువత రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం లేదని అనిపిస్తోందని అన్నారు. వైసీపీ పాలనలో మన రాష్ట్రంలో యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన ఎమ్మెల్యేల ఆగడాలకు అడ్డుకట్ట వేయకుండా విపరీతమైన స్వేచ్ఛ ఇచ్చారన్నారు. రాష్ట్రంలో మహిళలు పిల్లలపై దాడులు అరాచకాలు పెరిగాయన్నారు. పోలీసు లను, మీడియాను కూడా భయపడుతున్నారన్నారు. భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమానికి తాను వెళుతుంటే ప్రజల నుండి వస్తున్న స్పందన చూసి తాను ఆకార్యక్రమానికి వెళ్లకుండా ఎమ్మెల్యే పోలీసులతో అడ్డుకునే ప్రయత్నం చేశారన్నారు. ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారనిఅఖిలప్రియ విమర్శించారు. ఆళ్లగడ్డలో రౌడీయిజం గుండాయిజం వైకాపా నాయకులు తీసుకొని వస్తున్నారని ఆరోపించారు. మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి హుందాతనపు రాజకీయాలు చేసే వాళ్ళని అఖిలప్రియ కితాబు ఇచ్చారు. యాదవాడలో మా అమ్మ శోభా నాగిరెడ్డి ఒకవైపు ప్రచారం చేస్తుంటే, మరోవైపు గంగుల ప్రతాపరెడ్డి ప్రచారం చేసే వారని ప్రోటోకాల్ కు ఎంతో గౌరవం చేయాలని, మీ పెదనాన్న చూసి అయినా మీరు నేర్చుకోవాలని అఖిలప్రియ ఎద్దేవా చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే పోలీసులకు, మీడియాకు పూర్తి స్వేచ్ఛను ఇస్తామన్నారు. నా దగ్గర మీ కుటుంబంలో వారు చేసే అవినీతికి సంబంధించి పూర్తి ఆధారాలు ఉన్నాయని త్వరలోనే బయట పెడతానని భూమ అఖిల ప్రియ హెచ్చరించారు.

సామాజిక అభివృద్ధిపై ప్రజంటేషన్ ఇచ్చిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర. బ్యూరో–కర్నూలు : ఢిల్లీ లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సమక్షంలో సామాజిక అభివృద్ధిపై కర్నూలు జిల్లా కలెక్టర్ డా.జి. సృజన ప్రజంటేషన్ ఇచ్చారు.గురువారం నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ అంశంపై జాతీయ స్థాయిలో అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో ఈ నెల 26 వ తేదీ నుంచి 29 వ తేదీ వరకు సమావేశాలు నిర్వహించడం జరుగుతోంది.... ఈ సమావేశాలకు హాజరయ్యేందుకు దేశంలోని 5 రాష్ట్రాల నుండి 5 జిల్లాల కలెక్టర్ లు ఎంపిక అయ్యారు.. ఆంధ్ర ప్రదేశ్, గుజరాత్, జార?ండ్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాల నుండి 5 గురు జిల్లా కలెక్టర్ లు హాజరు కాగా, ఆంధ్ర ప్రదేశ్ నుండి కర్నూలు జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఈ సమావేశాలకు హాజరయ్యారు.ఇందులో భాగంగా ప్రధానమంత్రి ముందు కలెక్టర్ జిల్లాలో బాల్య వివాహాల నియంత్రణ, రక్తహీనత పరీక్షల నిర్వహణ,రక్త హీనత నివారణకు తీసుకుంటున్న చర్యలు, విద్యాభివృద్ధి తదితర అంశాలపై కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు..కర్నూలు జిల్లా తెలంగాణ,కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ మూడు రాష్ట్రాలకు జంక్షన్ గా ఉన్న జిల్లా అని, హైదరాబాదు, బెంగళూరు లాంటి అభివృద్ధి చెందిన ప్రదేశాలకు మధ్యలో ఉన్న జిల్లా, వ్యవసాయం మీద ఆధారపడిన జిల్లా అని జిల్లా గురించి కలెక్టర్ పరిచయం చేశారు.కర్నూలు జిల్లా లో హొళగుంద, మద్దికెర, చిప్పగిరి ప్రాంతాలను కేంద్ర ప్రభుత్వం యాస్పిరేషనల్ బ్లాక్స్ గా గుర్తించిందని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రాంతాల్లో ప్రకారం 70 శాతం సీజనల్ గా వలసలు వెళుతున్నట్లు గుర్తించిందన్నారు.. వెనుకబాటు తనం వల్ల బాల్య వివాహాలు జరుగుతున్నాయన్నారు..ఈ సమస్యకు కారణం నిరక్షరాస్యత,పేదరికం,మూఢనమ్మకాలు కూడా ఒక కారణమన్నారు..జిల్లాలో బాల్య వివాహాల నియంత్రణ పై ప్రత్యేక దృష్టి సారించామని కలెక్టర్ తెలిపారు..గత ఆర్థిక సంవత్సరంలో 60 (96.7 శాతం) బాల్యవివాహాలను ఆపగలిగామన్నారు.. గ్రామ సచివాలయాలు చైల్డ్ మ్యారేజ్ ప్రివెన్షన్ యూనిట్లుగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా హొళగుంద సమీపంలోని పెద్ద హరివాణం గ్రామానికి చెందిన నిర్మలను ఉదాహరణగా కలెక్టర్ వివరించారు. నిర్మల... చాలా తెలివైన అమ్మాయి అని, పదవ తరగతిలో 90 శాతం పైగా మార్కులు సాధించిందని, ఈ అమ్మాయి తన కుటుంబ నేపథ్యం కారణంగా కాలేజీకి వెళ్లకుండా వ్యవసాయ కూలీ గా పనికి వెళ్తూ పెళ్లికి సిద్ధపడవలసి వచ్చిందని, అలాంటి పరిస్థితుల్లో ఆ అమ్మాయిని బాల్య వివాహాన్ని నిరోధించి ఇంటర్మీడియట్ చేర్పించి చదివించడం జరిగిందని కలెక్టర్ వివరించారు..తల్లిదండ్రులకు సరియైన అవగాహన కల్పించి వారిలో మార్పు తీసుకు రావడానికి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు.గ్రామ సచివాలయాల ద్వారా జూన్,జూలై, ఆగస్టు మాసాల్లో ఇంటింటికీ వెళ్లి 5 నుండి 18 ఏళ్ల బాలికలను గుర్తించి, 11,000 మంది బాలికలను స్కూల్ కి రప్పించ గలిగామని కలెక్టర్ తెలిపారు..వలస వెళుతున్న విద్యార్థులకు 71 సీజన్ వసతి గృహాలను ఏర్పాటు చేశామని, అనీమియా – ముక్త జిల్లాగా తీర్చిదిద్దేందుకు 86% బాలికలకు అనీమియా టెస్టులను నిర్వహించామని, అందులో 42 శాతం మంది బాలికలకు రక్తహీనత ఉందని గుర్తించి, వారికి న్యూట్రిషన్, ఐరన్, ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్స్ అందించడం, డీ వార్మింగ్ చేయగలిగామని కలెక్టర్ తెలిపారు. వీటితో పాటు విద్యా కానుక ద్వారా స్కూల్ కిట్స్, అమ్మఒడి ద్వారా 15 వేల రూపాయల సహాయం వంటి పథకాల ద్వారా విద్యార్థులు విద్యకు దగ్గర అవుతున్నారని తెలిపారు..కళ్యాణమస్తు , షాది తోఫా ల ద్వారా లక్ష రూపాయల సహాయంతో పాటు 10 వ తరగతి పూర్తి చేయాలన్న నిబంధన వల్ల బాల్యవివాహాలను అరికట్టడానికి వీలవుతోందని కలెక్టర్ వివరించారు.బాలికా విద్యను మరింత ప్రోత్సహించే విధంగా, జిల్లాలో మరింత మంది నిర్మల లను చూసే దిశగా చర్యలు తీసుకోవడం తో పాటు ఆరోగ్యకరమైన, సామాజిక, ఆర్థికాభివృద్ధి తో కూడిన జిల్లాగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్నామని కలెక్టర్ తన ప్రజంటేషన్ ద్వారా వివరించారు.

సెవెంత్ - డే అడ్వెంటిస్ట్ చర్చి ప్రతిష్ట

విశాలాంధ్ర–ఆత్మకూరు రూరల్ : ఆత్మకూరు మండలం కురుకుందలో

గురువారం సెవెంత్ - డే అడ్వెంటిస్ట్ చర్చి 20వ వార్షికోత్సవ ప్రతిష్ట సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి కురుకుందా గ్రామ నాయకులు బుడ్డాకు ఘనంగా స్వాగతం పలికి శ్యాలువతో సన్మానిచ్చారు.

2024లో టీడీపీ గెలుపును ఎవరు ఆపలేరు

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపును

ఎవరు ఆపలేరని మాజీ జడ్పిటిసి చాంద్ బాషా అన్నారు. మండలంలోని జి.జంబులదిన్నెలో గురువారం భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను పంపిణీ చేశారు. మాజీ మంత్రి అఖిలప్రియ ఆదేశాల మేరకు జంబులదిన్నెలోని 129 బూత్ లో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఇంటింటికి తిరిగి టిడిపి అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమని వివరించారు.

టీడీపీ నేతను పరామర్శించిన తిక్కారెడ్డి

విశాలాంధ్ర – పెద్దకడబూరు : మండల పరిధిలోని జాలవాడిలో

వెన్నెముక ఆపరేషన్ చేయించుకున్న టీడీపీ నాయకులు ముక్కరన్నను నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ తిక్కారెడ్డి, రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి గురువారం ఇంటికెళ్లి పరామర్శించి ధైర్యంగా ఉండాలని, తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇందులో టీడీపీ నాయకులు భీమరాయుడు, తాయన్న, శ్రీనివాసులు, యంకప్ప, ఐటీటిపి అధ్యక్షులు సల్మాన్ రాజు ఉన్నారు.

గ్లోబల్ జీనియస్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి

మండల విద్యాధికారి వినోద్ కుమార్ ను సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర –గోనెగండ్ల : బీసీ ఎస్సి ఎస్టీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి సంఘం వినతిస్థానిక గోనెగండ్ల మండలంలో హైవే రహదారి ఆనుకొని ఉన్నటువంటి గ్లోబల్ జీనియస్ స్కూల్ గుర్తింపు రద్దు చేసి అనుమతులు ఇచ్చినటువంటి ఎంఈఓ ను సస్పెండ్ చేయాలని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ దినేష్ కుమార్ గారికి బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సంఘంఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నరసన్న యాదవ్ మాట్లాడుతూ హైవే రహదారికి పక్కనే ఉండటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ఎంఈఓ పర్మిషన్ ఇవ్వడం హేయమైన చర్య అని వారన్నారు తక్షణమే స్కూల్ గుర్తింపు రద్దుచేసి మరియు ఎంఈఓ ను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.

బాబు గెలుపుతో భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర– కోవెలకుంట్ల: టీడీపీ అధినేత, మాజీ సీఎం నారా

చంద్రబాబు నాయుడుప్రకటించిన మేనిఫెస్టోనే ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటగానిలుస్తుందని టీడీపీ మాజీ ఎమ్మెల్యే బీసీజనార్ధన్‌రెడ్డి మండల కోవెలకుంట్లకేంద్రమైన సౌదరిదీన్నెలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, రాబోవు రోజులలో టిడిపి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ 6 పథకాల ద్వారా ప్రజలకు కలిగే మేలు గురించి అవగాహన కల్పించారు. అనంతరం కర్ర పత్రాన్ని కూడా పంపిణీ చేశారు. గ్రామంలోని ప్రజలతో రచ్చబండ ద్వారా ప్రజావేదికను నిర్వహించి.. ఒక్కో ఇంటికి ఎంత మొత్తం లబ్ది చేకూరుతుందో వివరించారు.కార్యక్రమంలో సుబ్బారెడ్డి, దస్తగిరి, మద్దిలేటి, రవికుమార్‌రెడ్డి, కార్యకర్తలు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

డా.రవికృష్ణకు జాతీయ ఉత్తమ పురస్కారం

విశాలాంధ్ర – నంద్యాల: జాతీయ ఐఎంఏ 'ఉత్తమ రాష్ట్ర అధ్యక్షుడిగా జాతీయ పురస్కారం'ఐఎంఏ జాతీయఅధ్యక్షులు డా.శరద్ కుమార్ అగర్వాల్, నూతన జాతీయ అధ్యక్షులు డాక్టర్ అశోకన్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అనిల్ నాయక్ కేరళ రాష్ట్రం తిరువనంతపురంలో గురువారం జరిగిన 98వ ఐఎంఏ జాతీయ సదస్సులో ప్రదానం చేశారు. ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ జి.రవికృష్ణ రాష్ట్రంలో నూతనంగా వెయ్యి మంది వైద్యులను ఐఎంఏ సభ్యులుగా చేర్చుకోవడంతో మొత్తం రాష్ట్ర ఐఎంఏ సభ్యుల సంఖ్య ఇరవై వేలకు పైగా పెంచినందుకు, కొత్తగా ఆరు నూతన శాఖలు ప్రారంభించడం, పలు నిరంతర వైద్య విద్యా సదస్సులు నిర్వహించినందుకు, ఐఎంఏ వైద్యుల సమస్యల పరిష్కారం కోసం చేసిన కృషికి, వివిధ వైద్య సేవా కార్యక్రమాలు, ఆరోగ్య అవగాహన సదస్సులు విస్తృతంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన దానికి గుర్తింపుగా ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందజేశారు.

వైఎస్సార్ పెన్షన్ కానుక, చేయూత, ఆసరా పథకాలను విజయవంతంగా అమలు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో –కర్నూలు : జిల్లాలో వైఎస్సార్ పెన్షన్ కానుక, చేయూత, ఆసరా పథకాలను విజయవంతంగా అమలు చేయాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య అధికారులను ఆదేశించారు.తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం నుంచి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వైఎస్సార్ పెన్షన్ కానుక, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, తదితర పథకాల అమలుపై రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, కోడుమూరు ఎమ్మెల్యే డా.సుధాకర్, ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి, మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోస్, డిసిఎంఎస్ చైర్మన్ శిరోమణి మద్దయ్య, డిఆర్డిఏ పిడి సలీమ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జాయింట్ కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో వైఎస్సార్ పెన్షన్ కానుక, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా పథకాలను విజయవంతంగా అమలు చేయాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయా ప్రభుత్వ పథకాల కింద నిర్వహించే కార్యక్రమల కోసం ముందుగానే షెడ్యూల్ ను సిద్ధం చేసుకోవాలన్నారు. ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకొని షెడ్యూల్ ని రూపొందించుకోవాలని, ఆయా కార్యక్రమాల్లో వారు పెద్దఎత్తున పాల్గొనేలా చూడాలన్నారు. జనవరి ఒకటో తేదీ నుంచి 8వ తేదీ వరకు వైఎస్సార్ పెన్షన్ కానుక కింద కార్యక్రమాలు నిర్వహించాలని, జనవరి 23వ తేదీన వైఎస్సార్ ఆసరా కార్యక్రమం, ఫిబ్రవరి 5వ తేదీన వైఎస్సార్ చేయూత పథకం ప్రారంభించడం జరుగుతుందని, చేయూత కింద 5 నుంచి 14వ తేదీ వరకు కార్యక్రమాలు చేపట్టాలని, ఆయా పథకాల కింద మండల, గ్రామ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆయా కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇందుకోసం ముందుగానే అన్ని ఏర్పాట్లు చేపట్టాలని, ఇందులో ఎక్కడ పొరపాట్లు జరగకూడదని జేసీ అధికారులను ఆదేశించారు.

గ్రామస్థాయిలో ఆణిముత్యాలు దేశానికి అందించడమే ఆడుదాం ఆంధ్ర లక్ష్యం

విశాలాంధ్ర–బనగానపల్లె : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రస్తుత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం గ్రామస్థాయిలో ప్రావీణ్యం ఉన్న క్రీడాకారులను ఆణిముత్యాలను వెలికి తీసి దేశానికి అందించడమే దీని యొక్క ముఖ్య ఉద్దేశం అని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి అన్నారు. అందులో భాగంగా గురువారం బనగానపల్లె మండలంలోని పలుకూరు జడ్పీహెచ్ హైస్కూల్ లో కబడ్డీ ,కోకో, వాలీబాల్ ఆటలను టాస్ వేసి ఆయన చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా శేషి రెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం చేపట్టడం ఎంతో ఆనందదాయకమని ఈ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం గ్రామీణ ప్రాంతాలలో ప్రావీణ్యమున్న క్రీడాకారులను వెలికి తీసి దేశానికి అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి గురు ప్రసాద్, ఈవో శ్రీనివాసులు, స్కూల్ ప్రధానోపాధ్యాయులు గౌరీ శంకర్, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులు, పంచాయతీ సెక్రెటరీ నారాయణమ్మ, బాలకృష్ణ రెడ్డి , వెంకటరమణ, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మునిగిపోయిన పడవ..ఎంత మంది పీకేలు వచ్చినా ఒడ్డుకు చేర్చలేరు

విశాలాంధ్ర – నంద్యాల : తెలుగుదేశం పార్టీ మునిగిపోయిన పడవ అని, ఎంత మంది పీకేలు వచ్చినా ఒడ్డుకు చేర్చలేరని ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి పేర్కొన్నారు. నంద్యాల పట్టణ 20 వార్డు కౌన్సిలర్ మురళి, వార్డు ఇన్చార్జి ఆంజనేయులు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొని ప్రతి గడపలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. అనంతరం అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చిన్న చిన్న సమస్యలను అక్కడికకఅక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా మాట్లాడుతూ నియోజకవర్గంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం దాదాపు 95శాతం పూర్తయిందని, సీఎం జగన్ ప్రజల కష్టాలు తెలుసుకోవడానికే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నంద్యాలలో కొందరు టిడిపి నాయకులు అది చేస్తాను ఇది చేస్తామంటూ ప్రజల ముందర ఊదరగొడుతున్నారని,గతంలో రెండుసార్లు మంత్రిగా ఉండి ప్రజలకు ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. దోచుకోవడం దాచుకోవడం తప్ప నంద్యాలకు చెప్పుకోదగ్గ అభివృద్ధి పని ఒక్కటీ చేయలేదన్నారు. రానున్న ఎన్నికల్లో నంద్యాలలో వైఎస్ఆర్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాబునిసా, దేశం సుధాకర్ రెడ్డి, వార్డు నాయకులు, మునిసిపల్ అధికారులు, వార్డు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన విద్యా విధానంపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర – నంద్యాల: నంద్యాలలోని శ్రీ రామక్రిష్ణ డిగ్రీ కళాశాలలో నూతన విద్యా విధానంపై అవగాహన సదస్సు జరిగింది. శ్రీ రామక్రిష్ణ విద్యా సంస్థల అధినేత డాక్టర్ జి. రామక్రిష్ణ రెడ్డి ఆధ్వర్యములో నూతన విద్యా విధానంపై నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిదిగా రాయలసీమ యూనివర్సిటీ పూర్వ వైస్ చాన్సెలర్ ప్రొఫెసర్ వి. నరసింహులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ నరసింహులు మాట్లాడుతూ రాబోయే కాలములో విద్యావ్యవస్థలో అధ్యాపకులు ఏవిధమైన టెక్నాలజీ వినియోగించుకోవాలి, ఎటువంటి మార్పులు విద్యా వ్యవస్థలో రాబోతున్నాయి వాటికనుగుణముగా అధ్యాపకులు ఏవిధముగా మార్పు చెందవలెనో వివరణాత్మకమైన పద్ధతులలో ఉదాహరణలతో వివరించారు. డాక్టర్ రామక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ఇటివంటి అవగాహన సదస్సుల వలన అధ్యాపకులకు రాబోయే విద్యా సంవత్సరములో జరుగబోవు మార్పులపైన అవగాహన కలుగుతుందని దాని ద్వారా వారు విద్యార్థులకు తగు సలహాలు సూచనలు ఇచ్చి విద్యార్థుల ప్రతిభను మెరుగు పరుచుకొనుటకు సహాయపడగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బయ్య, డైరెక్టర్ హేమంత్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

జనసేన పార్టీలో చేరిక

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : జనసేన పార్టీలో రోజురోజుకు ఇతర పార్టీల నుంచి వలసలు కొనసాగుతున్నాయి. అందులో భాగంగా రుద్రవరం మండలం ముత్తలూరు గ్రామానికి చెందిన ముప్పై కుటుంబాల వారు పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి గ్రామ జనసేన పార్టీ నాయకులు ఇల్లూరి ప్రహ్లాద రెడ్డి అధ్వర్యంలో స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఇరిగెల బ్రదర్స్ సమక్షంలో గురువారం జనసేన పార్టీలో చేరినారు. ఈసందర్భంగా ఆళ్లగడ్డ నియోజకవర్గం జనసేన నాయకులు ఇరిగెల రాంపుల్లా రెడ్డి, ఇరిగెల సూర్య నారాయణ రెడ్డిలు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పవన్, చందు, బాల నరసింహ, మాబు హుస్సేన్, సురేష్, మోహన్ రెడ్డి, దస్తగిరి తదితరులు చేరారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పోలిరెడ్డి, హరి, మేకల రామకృష్ణ, పెద్ద బాలయ్య, పెసరాయి చాంద్ బాషా, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా స్థావరాలపై పోలీసుల దాడులు

విశాలాంధ్ర – పెద్దకడబూరు : పెద్దకడబూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని

ముచ్చిగిరి గ్రామ శివారుల్లోని కొండల్లో నాటుసారా తయారీ స్థావరాలపై ఎస్ఐ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం పోలీసులు దాడులు నిర్వహించారు. దాడుల్లో 1600 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. అలాగే 30 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. నాటుసారా తయారీ చేస్తున్న ముచ్చిగిరి గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు పరారయ్యారు. ఈసంఘటనపై ఎస్ఐ మహేష్ కుమార్ కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలోని వివిధగ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై ఉక్కుపాదం మోపుతున్నట్లు స్పష్టం చేశారు. అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. దాడులలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నట్టేటా ముంచే నమ్మక ద్రోహి జగన్‌రెడ్డి

విశాలాంధ్ర – బనగానపల్లె: నమ్ముకున్న వారిని నట్టెముంచే నమ్మక ద్రోహి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి విమర్శించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ వాడుకు ని వదిలేయడం జనగ్ రెడ్డి నైజం-తన సొంత ప్రయోజ నం కోసం ఎవరినైనా బలిపెట్టడం అతని లక్షణం-చెప్పే దొకటి, చేసేదొకటి- విశ్వసనీయత లేని వ్యక్తి జగన్ రెడ్డి అని 57 నెలల పాలనలో ప్రజలకు స్పష్టమైంది అని తీవ్ర విమర్శలు గుప్పించారు.తల్లికి చెల్లికి ద్రోహం చేశాడని, తండ్రికి ఆత్మగా పేరు పడ్డ కేవీపీ రామచంద్రరావు, నీడగా ఉన్న సూర్యుడు నేడు జగన్ వెంట లేరని, ఎత్తుకొని పెంచిన చిన్నాన్నను కిరాతకంగా హత్య చేసిన నెరస్తులను కాపాడుతున్నాడని,ఓట్లేసి గెలిపించిన పులివెందుల ప్రజలకు నమ్మకద్రోహం చేశారని, కడప స్టీల్ ప్లాంట్ లేదు అన్నమయ్య డ్యాం బాధితుల్ని నట్టేట ముంచాడని,కృష్ణా, తుంగభద్ర జలాలపై హక్కుల్ని ధారాదత్తం చేసిరాయలసీమప్రాజెక్టులకు ద్రోహం చేశాడన్నారు. నమ్మిన ఎమ్మెల్యేలకు ద్రోహం చేశాడు నమ్మి ఓట్లేసిన దళితులు, మైనార్టీలకు ద్రోహం చేసి సిటిజన్ బిల్లుకు పార్లమెంట్‌లో ఓటు వేశాడు,వాలంటీర్లను మోసం చేశాడన్నారు. సీపీఎస్ రద్దు హామీపై ఉద్యోగుల్ని మోసం చేశాడన్నారు. సమావేశంలో నియోజకవర్గం టీడీపీ పరిశీలకులు కనుమూరి బాచి చౌదరి పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర –ఉయ్యాలవాడ: రాష్ట్రంలో పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఆర్.జంబులదిన్నెలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నుండి నాలుగున్నర సంవత్సరాల కాలంలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను బుక్లెట్లు అందజేస్తూ వివరించారు. మళ్లీ సంక్షేమ ప్రభుత్వం రావడానికి ప్రతి ఒక్కరు వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీకి ఆశీస్సులు అందించాలన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడుకు ఏనాడు పేదలు గుర్తుకు రాలేదని మళ్లీ ఎన్నికల ముందు బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ పేరుతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని, తెలుగుదేశం పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు కసాని పుణ్యలక్ష్మి దేవి, గ్రామ సర్పంచ్ ప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు సత్తిగారి బాలిరెడ్డి, వైయస్ఆర్సీపీ మండల అధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్ రెడ్డి, మండల బూత్ కన్వీనర్ పల్లె గురు ప్రసాద్ రెడ్డి, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఎంఈఓ ప్రతాప్ రెడ్డి, ఈఓపిఆర్డి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బెదిరింపులకు పాల్పడితే సహించేది లేదు..

విశాలాంధ్ర–మిడుతూరు : అంగన్వాడి కార్మికులకు న్యాయమైన వేతనాలు అందే వరకు సమ్మె కొనసాగుతుందని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలని కార్మికులు కోరుతున్నారని తక్షణమే కనీస వేతనం అమలు చేసి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గ్రాట్యూటీ చెల్లించాలని ఎన్ని నిర్బంధాలు పెట్టిన సమ్మె కొనసాగుతుందని అంగన్వాడి కార్మికుల చర్చలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడితే కార్మికులు ఉద్యమాన్ని ఉధృతం చేస్తారని ఏఐటీయుసి జిల్లా అధ్యక్షులు రఘురాం మూర్తి,రాష్ట్ర కార్యదర్శి ఎం రమేష్ బాబు హెచ్చరించారు..గురువారం మండల కేంద్రమైన మిడుతూరు స్థానిక బస్టాండ్ సెంటర్‌లో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంగన్వాడి కార్మికులు మానవహారం చేశారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రఘురాం మూర్తి,రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న లక్షమంది అంగన్వాడీ కార్మికులు తమ న్యాయమైన వేతనాల పెంపుపై నాలుగున్నర సంవత్సరాలుగా శాంతియుతంగా ఆందోళన చేస్తూ ప్రభుత్వానికి తెలియజేస్తున్నారని, అధికారులను మంత్రులను కలిసి విన్నవిస్తున్న రాష్ట్ర ప్రభుత్వంలో చలనం లేదన్నారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ కంటే వెయ్యి రూపాయల వేతనం అదనంగా ఇస్తానన్న హామీని అమలు చేయాలని కార్మికుల కోరుతున్నారన్నారు..సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గ్రాట్యూటీని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు..పేస్ యాఫ్ రద్దు చేయాలన్నారు.. కార్మికులు అడిగే న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా సమ్మెను తప్పుదోవ పట్టించేందుకు అధికార యంత్రాంగాం చూడడం తగదు అన్నారు.. సమస్యలు పరిష్కరించి సమ్మె విరమించాలనే ప్రయత్నం చేయకుండా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అధికారుల మధ్య విభేదాలు సృష్టించే పద్ధతి మానుకోవాలన్నారు.